క్లుప్తంగా

బ్రహ్మోత్సవాలు ప్రారంభం

నెల్లూరు(బృందావనం): సంతపేటలోని ఆంజనేయస్వామి దేవస్థానంలో వార్షిక బ్రహ్మోత్సవాలను భక్తిశ్రద్ధలతో మంగళవారం ప్రారంభించారు. అంకురార్పణను వేడుకగా జరిపారు. ఈ నెల 27 వరకు విశేష పూజా కార్యక్రమాలను రోజూ నిర్వహించనున్నామని ఈఓ దర్గయ్య తెలిపారు.

• ఉస్మాన్‌సాహెబ్‌పేటలోని కోదండరామ స్వామి దేవస్థానంలో బ్రహ్మోత్సవాలను గురువారం నుంచి ఈ నెల 28 వరకు నిర్వహించనున్నామని ఈఓ దర్గయ్య చెప్పారు.

మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలి



నెల్లూరు(బృందావనం): మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలని పండితుడు, విద్వాన్ ఆలూరి శిరోమణిశర్మ పేర్కొన్నారు. పురమందిర ప్రాంగణంలోని రేబాల లక్ష్మీనరసారెడ్డి స్మారక భవనంలో సాహితీవేత్త నేలనూతల శ్రీకృష్ణమూర్తి స్మారకోపన్యాసాన్ని నెల్లూరు వర్ధమాన సమాజ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. నేలనూతల శ్రీకృష్ణమూర్తి ఆదర్శ జీవితం – సందేశం అనే అంశంపై ఉపన్యసించారు. తొలుత సాహితీవేత్తలు ఎన్నెస్కే, వేదం వెంకటరామన్ చిత్రపటాలకు నివాళులర్పించారు. అనంతరం శిరోమణిశర్మను సత్కరించారు. నెల్లూరు వర్ధమాన సమాజ కార్యదర్శి మజ్జిగ ప్రభాకర్‌రెడ్డి, సాహితీవేత్త కాళిదాసు పురుషోత్తం వీఆర్ కళాశాల విశ్రాంత ప్రిన్సిపల్ సుబ్రహ్మణ్యం, దుర్గా మురళీకృష్ణ, ఆదిశంకర ధ్యాన మందిర కమిటీ నిర్వాహకులు నరసింహం, చక్రాల ఆనంద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు మైనుద్దీన్ రాజీనామా

నెల్లూరు(వీఆర్సీసెంటర్): పీసీసీ అధికార ప్రతినిధి, ఆత్మకూరు నియోజకవర్గానికి చెందిన మైనుద్దీన్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. ఈ మేరకు రాజీనామా పత్రాన్ని ఫ్యాక్స్ ద్వారా పీసీసీ అధ్యక్షురాలు షర్మిలకు పంపారు. ఏ పార్టీలో చేరేది త్వరలోనే తెలియజేస్తానన్నారు.

రూ.లక్ష నగదు స్వాధీనం

మనుబోలు : ఎన్నికల నేపథ్యంలో మనుబోలు కోదండరామపురం వద్ద హైవేపై తనిఖీలు నిర్వహిస్తుండగా ఎటువంటి బిల్లులు లేకుండా తీసుకెళ్తున్న రూ.లక్ష నగదును మంగళవారం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మండలంలోని నాయుడుపల్లికి చెందిన పలుచూరు రత్నయ్య బిల్లులు లేకుండా నగదును తీసుకెళ్తుండగా స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై అజయ్ కుమార్ తెలిపారు. కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నామన్నారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన

పొదలకూరు : అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా పొదలకూరు ఫైర్‌స్టేషన్ అధికారి వరకుమార్ పట్టణంలోని నివాస ప్రాంతాల్లో అగ్ని ప్రమాదాలపై మహిళలకు మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వంట గ్యాస్ సిలిండర్ల వినియోగం, గ్యాస్ వల్ల కలిగే అగ్నిప్రమాదాలను వివరించారు. వంట చేసే సందర్భంలో అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. వంట సిలిండర్ నుంచి గ్యాస్ లీకైనా, మంటలు వ్యాపించినా వెంటనే తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అనంతరం వారికి ప్రమాదాలు–జాగ్రత్తలపై కరపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫైర్‌స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్ఈఐఎల్‌లో భద్రతకు పెద్దపీట

తోటపల్లిగూడూరు : ప్రపంచ స్థాయి భద్రతా ప్రమాణాలకు పెద్దపీట వేయడంలో ఎస్ఈఐఎల్ రోల్ మోడల్‌గా నిలిచిందని ఏపీ జెన్‌కో చీఫ్ ఇంజినీర్ సుధీర్‌బాబు అన్నారు. మండలంలోని అనంతపురంలో ఉన్న ఎస్ఈఐఎల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ (సీల్) కార్యాలయంలో 53వ జాతీయ భద్రతా వారోత్సవాలు మంగళవారం ముగిసింది. ఈ సందర్భంగా సుధీర్‌బాబు మాట్లాడుతూ కంపెనీ విజయానికి అత్యంత ప్రధానమైన భద్రత విషయంలో ఎస్ఈఐఎల్ ప్రత్యేక శ్రద్ధ చూపడం హర్షణీయమన్నారు. అనంతరం భద్రత ప్రమాణాల విషయంలో నిబద్ధత ప్రదర్శించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందించారు. కార్యక్రమంలో కంపెనీ సీఈఓ శ్రీరాఘవ్ త్రివేది, ఓఅండ్‌ఎం హెడ్ సునీల్‌కుమార్ గుప్తా, హెచ్ఎస్ఈ హెడ్ పవన్‌కుమార్‌రావు తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా మద్యం విక్రయిస్తే చర్యలు

బుచ్చిరెడ్డిపాళెం రూరల్ : సాధారణ ఎన్నికల నేపథ్యంలో ఎవరైనా అక్రమంగా మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్ఈఓ పి.దయాసాగర్ అన్నారు. పట్టణంలోని సెబ్ కార్యాలయాన్ని మంగళవారం ఆయన తనిఖీ చేశారు. రికార్డులు సక్రమంగా భద్రపరచాలని సూచించారు. అనంతరం మాట్లాడుతూ మద్యం అక్రమ విక్రయాలపై సమాచారం అందిస్తే చర్యలు తీసుకుంటామని చెప్పారు.

కూరగాయల మార్కెట్‌ను ఆధునికీకరిస్తాం



వ్యాపారులను ఆప్యాయంగా పలకరిస్తున్న విజయసాయిరెడ్డి, ఆదాల ప్రభాకర్‌రెడ్డి

• వైఎస్సార్‌సీపీ నెల్లూరు లోక్‌సభ అభ్యర్థి విజయసాయిరెడ్డి

నెల్లూరు సిటీ: మద్రాస్ బస్టాండ్ సమీపంలోని ఏసీ కూరగాయల మార్కెట్‌ను పూర్తి స్థాయిలో ఆధునికీకరిస్తామని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు లోక్‌సభ అభ్యర్థి వేణుంబాక విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. మార్కెట్ వ్యాపారులతో మాటామంతి కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. వ్యాపారులు, కొనుగోలుదారులు, కార్మికులను పలకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మార్కెట్లో 286 దుకాణాలున్నాయని, తమ పార్టీ అధికారంలోకి వచ్చాక అత్యాధునిక సదుపాయాలతో వీటిని అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. మార్కెట్ సమీపంలోని రెండెకరాల స్థలాన్ని అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. రైతుబజార్‌లో నిరుపయోగంగా ఉన్న షాపులను తీర్చిదిద్ది వ్యాపారులకు అందజేస్తామని హామీ ఇచ్చారు. కాగా గత ఎన్నికల్లో సైతం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకే ఓటేశామని, ఈసారి మద్దతును తెలుపుతామని వ్యాపారులు చెప్పారు. పార్టీ నెల్లూరు రూరల్, సిటీ అభ్యర్థులు ఆదాల ప్రభాకర్‌రెడ్డి, ఖలీల్ అహ్మద్, ఎమ్మెల్సీ, పార్టీ జిల్లా అధ్యక్షుడు పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, మేయర్ స్రవంతి, నేతలు మలిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, మలిరెడ్డి కోటారెడ్డి, మాళెం సుధీర్‌కుమార్‌రెడ్డి, ఆనం జయకుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నామినేషన్లలో అన్ని పత్రాలను సమర్పించండి



మాట్లాడుతున్న కమిషనర్

నెల్లూరు(బారకాసు): ఎన్నికల సంఘం నిర్దేశించిన అన్ని పత్రాలను నామినేషన్ల సమయంలో సమర్పించాలని నెల్లూరు సిటీ నియోజవర్గ రిటర్నింగ్ అధికారి, కమిషనర్ వికాస్ మర్మత్ పేర్కొన్నారు. నగరపాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని తప్పక పాటించాలని కోరారు. ఎన్నికల ఖర్చుల అకౌంటింగ్‌ను పారదర్శకంగా నమోదు చేయాలని సూచించారు.

ఎన్నికల ప్రక్రియలో జాగ్రత్తలు అవసరం



మాట్లాడుతున్న వికాస్ మర్మత్

• కమిషనర్ వికాస్ మర్మత్

నెల్లూరు(బారకాసు): ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ల ప్రక్రియ గురువారం ప్రారంభంకానున్న తరుణంలో అధికారులు అత్యంత జాగ్రత్తగా విధులు నిర్వర్తించాలని సిటీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, కమిషనర్ వికాస్ మర్మత్ పేర్కొన్నారు. నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ తదితరాలపై ఎన్నికల అధికారులు, నోడల్ అధికారులతో సమావేశాన్ని నగరపాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నిబంధనలను పాటిస్తూ నామినేషన్ల ప్రక్రియను నిర్వహించాలని చెప్పారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ముగిసేంత వరకు అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని కోరారు. పోలింగ్ సిబ్బందికి రెండు విడతల శిక్షణ పూర్తయిందని, మలి విడత శిక్షణను నిర్వహించేందుకు సిద్ధం కావాలని సూచించారు. పోలింగ్ ఎక్కువగా నమోదయ్యేలా ఓటర్లకు అవగాహన కల్పించాలని కోరారు. ఓటర్ స్లిప్పుల పంపిణీపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. మూడు అంతకన్నా ఎక్కువ పోలింగ్ కేంద్రాలు ఒకే ప్రాంగణంలో ఉంటే అక్కడ సీసీ కెమెరాలు, హెల్ప్ డెస్కులు తదితరాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎన్నికల అధికారులు శర్మద, దేవీకుమారి, సంపత్‌కుమార్, ఇనాయతుల్లా తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ ఉద్యోగులకు నగదు ప్రోత్సాహకాలు



నెల్లూరు సిటీ: విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన డ్రైవర్లు, కండక్టర్లకు అభినందన సభను ఆర్టీసీ నెల్లూరు ఒకటో డిపోలో మంగళవారం నిర్వహించారు. ఇందులో భాగంగా వీరికి నగదు ప్రోత్సాహకాలను మేనేజర్ మురళీకృష్ణ అందజేశారు.

ఆలయాల వద్ద పారిశుధ్య పనులు



నెల్లూరు(బారకాసు): శ్రీరామనవమిని పురస్కరించుకొని నగరంలోని వివిధ ఆలయాల వద్ద పారిశుధ్య పనులను చేపడుతున్నామని ఎంహెచ్ఓ వెంకటరమణ పేర్కొన్నారు. నగరంలోని శబరి శ్రీరామక్షేత్రం, వివిధ ఆలయాల వద్ద పారిశుధ్య పనులను మంగళవారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆలయ ప్రాంగణాల్లో డస్ట్‌బిన్ల ఏర్పాటు, బ్లీచింగ్, సున్నం చల్లడం తదితరాలను చేపడుతున్నామని వివరించారు. ఆలయ ప్రాంగణాల్లో నిషేధిత ప్లాస్టిక్‌ను వినియోగించకుండా భక్తులకు అవగాహన కల్పించనున్నామని తెలిపారు.

దుకాణాల్లో తనిఖీ

కేవీఆర్ పెట్రోల్ బంక్ కూడలి నుంచి అయ్యప్పస్వామి ఆలయం వరకు ప్రధాన రోడ్డులో ఉన్న అన్ని షాపులను వెంకటరమణ తనిఖీ చేశారు. డస్ట్‌బిన్లను ఏర్పాటు చేయని దుకాణాల నిర్వాహకులకు జరిమానాలను విధించారు. షాపుల్లోని డస్ట్ బిన్లకు నగరపాలక సంస్థ లోగో స్టిక్కర్లను అతికించి.. ఇంటింటి చెత్త సేకరణ వాహనాలకు మాత్రమే వ్యర్థాలను అందించాలని సూచించారు. హరనాథపురంలోని పలు వీధుల్లో కాలువల పూడికతీత పనులను ఆయన పరిశీలించారు.

శ్రీరామనవమికి ముస్తాబు



తలంబ్రాలను కలుపుతున్న భక్తులు



సీతారాముల కల్యాణాన్ని నిర్వహించేందుకు తీర్చిదిద్దిన వేదిక

నెల్లూరు(బృందావనం): శ్రీరామనవమిని పురస్కరించుకొని నగరంలోని శబరి శ్రీరామక్షేత్రంలో విశేష పూజలను మంగళవారం నిర్వహించారు. సీతమ్మను వధువుగా అలంకరించడం.. తలంబ్రాల బియ్యం కలపడం.. తాంబూలమిచ్చి వివాహానికి ఆహ్వానించడం తదితర కార్యక్రమాలను శాస్త్రోక్తంగా జరిపారు. శబరి శ్రీరామక్షేత్రం ఎదురుగా గల శ్రీరామకోటి స్తూప ప్రాంగణంలో సీతారాముల కల్యాణాన్ని అంగరంగవైభవంగా బుధవారం నిర్వహించనున్నారు. ఐదు వేల మంది భక్తులు కల్యాణోత్సవాన్ని వీక్షించేలా విశాలమైన వేదికను ఏర్పాటు చేశారు. ఆలయం వద్ద, ఆ మార్గాన్ని విద్యుద్దీపాలతో తీర్చిదిద్దారు.

వీరేశలింగం పంతులుకు నివాళి



నెల్లూరు(బృందావనం): రంగస్థల కీర్తిని దశదిశలా వ్యాప్తి చేసిన మహోన్నత వ్యక్తి కందుకూరి వీరేశలింగం పంతులు అని కేతా అంకుల్ మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు సుబ్బారావు పేర్కొన్నారు. నర్తకి సెంటర్‌లో కందుకూరి వీరేశలింగం పంతులు జయంతిని ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. జయప్రకాష్, శింగంశెట్టి మురళీమోహన్‌రావు, అరవ రామ్మోహన్, శ్రీనివాసులు, మస్తాన్, షరీఫ్, మహేష్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అండగా శాస్త్రవేత్తలు



నెల్లూరు(సెంట్రల్): రైతులకు శాస్త్రవేత్తలు అండగా ఉంటూ సూచనలు, సలహాలను అందిస్తుంటారని వ్యవసాయ పరిశోధన స్థాన సంచాలకులు ప్రశాంతి పేర్కొన్నారు. నగరంలోని ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ పరిశోధన స్థానంలో నెల్లూరు, చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లాల శాస్త్రవేత్తలు, వ్యవసాయాధికారులతో సమావేశాన్ని రెండో రోజు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఏయే పంటలను అధికంగా వేస్తారు.. నీటి వనరులెలా ఉన్నాయి.. నీరు సమృద్ధిగా లేని ప్రాంతాల్లో ఏ పంటలను సాగు చేయాలనే అంశాలపై గ్రామాలకు శాస్త్రవేత్తలు వెళ్లి రైతులకు అవగాహన కల్పించాలని కోరారు. అనంతరం రైతుల నుంచి వినతులను స్వీకరించారు. నెల్లూరు ప్రధాన శాస్త్రవేత్త వినీత తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న శ్రీరామకథా తరంగిణి సప్తాహం



సత్కార గ్రహీతతో నిర్వాహకులు

నెల్లూరు(బృందావనం): రేబాలవారివీధిలోని పీటీజీ టవర్స్‌లో పద్యసారస్వత పరిషత్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీరామకథా తరంగిణి సప్తాహం మంగళవారం ఆరో రోజూ కొనసాగింది. ఈ సందర్భంగా యుద్ధకాండంపై శతావధాని కొండపి మురళీకృష్ణ ఉపన్యసించారు. అనంతరం ఆయన్ను సత్కరించారు. పాముల మల్లికార్జునశర్మ, పోలవరపు లక్ష్మీనరసింహారావు, మెట్టు రామచంద్రప్రసాద్, నలుబోలు బలరామయ్యనాయుడు, చీమకుర్తి వెంకటేశ్వరరావు, అగస్త్యరాజు సుబ్బారావు, అన్నవరం సత్యనారాయణ, స్వామి సమయానంద, చక్కిరాల జయప్రసాద్, కోట శ్రీరామ్మూర్తి, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాదరణను ఓర్వలేకే విమర్శలు

నెల్లూరు (దర్గామిట్ట): జిల్లాలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి లభిస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేక టీడీపీ నేతలు విమర్శలు చేస్తున్నారని పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సమీర్‌ఖాన్ ఆరోపించారు. ఈ మేరకు మాగుంట లేఅవుట్లోని పార్టీ జిల్లా కార్యాలయంలో విలేకరులతో మంగళవారం ఆయన మాట్లాడారు. విజయసాయిరెడ్డిపై ఇష్టానుసారంగా మాట్లాడటం టీడీపీ నేత ఆనం వెంకటరమణారెడ్డికి తగదన్నారు. అజీజ్‌కు టీడీపీ వెన్నుపోటు పొడిచిందని ఆరోపించారు. నెల్లూరు సిటీ టికెట్‌ను ఖలీల్ అహ్మద్‌కు కేటాయించి అత్యంత గౌరవమిచ్చారని చెప్పారు. అజీజ్‌కు నారాయణ కనీస మర్యాద ఇవ్వడంలేదని మండిపడ్డారు. నెల్లూరు ఎంపీగా విజయసాయిరెడ్డి భారీ మెజార్టీతో విజయం సాధించడం తథ్యమన్నారు.

అందరికీ అండగా ఉంటా..



వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానిస్తున్న ఆదాల ప్రభాకర్‌రెడ్డి

• వైఎస్సార్‌సీపీ నెల్లూరు రూరల్ అభ్యర్థి ఆదాల ప్రభాకర్‌రెడ్డి
• పార్టీలో భారీగా చేరికలు



పార్టీలో చేరిన వారితో ఆదాల

నెల్లూరు సిటీ: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి తాను అండగా ఉంటానని పార్టీ నెల్లూరు రూరల్ నియోజకవర్గ అభ్యర్థి ఆదాల ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. 22వ డివిజన్లో టీడీపీ నుంచి 30 కుటుంబాలు ఆదాల ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో మంగళవారం చేరారు. నగరంలోని తన నివాసంలో నిర్వహించిన కార్యక్రమంలో వీరికి పార్టీ కండువాలను కప్పి ఆదాల సాదరంగా ఆహ్వానించారు. స్వాతి, మౌనిక, శ్రావణి, సంధ్య, వసంతమ్మ, మణెమ్మ, పుష్ప, శాంతి, వాణి, రమణమ్మ, తదితరులు పార్టీలో చేరారు. విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, సన్నపురెడ్డి పెంచలరెడ్డి, మల్లు సుధాకర్ రెడ్డి, కార్పొరేటర్ మూలె విజయభాస్కర్‌రెడ్డి, కొణిదెల నాగేంద్ర, సుబ్బమ్మ తదితరులు పాల్గొన్నారు.

• ఆమ్ ఆద్మీ పార్టీ మాజీ జిల్లా అధ్యక్షుడు సర్దార్, 100 మంది నేతలు, కార్యకర్తలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి కండువాలను కప్పి ఆదాల ప్రభాకర్‌రెడ్డి సాదరంగా ఆహ్వానించారు. జయమ్మ, దుర్గాప్రసాద్, వెంకటేష్, విష్ణువర్ధన్, రవూఫ్, బండెల రమేష్ తదితరులు పార్టీలో చేరారు. నేత రాజేష్, న్యాయవాది మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలతో సంతోషంగా ప్రజలు



ఎన్నికల ప్రచారంలో నేహారెడ్డి, సునందరెడ్డి

నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట): సీఎం జగన్‌మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు లోక్‌సభ అభ్యర్థి విజయసాయిరెడ్డి కుమార్తె నేహారెడ్డి పేర్కొన్నారు. తన తల్లి సునందతో కలిసి నగరంలోని 48వ డివిజన్లో ఇంటింటి ప్రచారాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నేహారెడ్డి మాట్లాడారు. మరింత సంక్షేమం, అభివృద్ధి కోసం జగనన్నను మరోసారి సీఎంను చేయాలని కోరారు. ఎంపీగా విజయసాయిరెడ్డి.. నెల్లూరు సిటీ ఎమ్మెల్యేగా ఖలీల్ అహ్మద్‌ను గెలిపించాలని కోరారు. పార్టీ డివిజన్ ఇన్‌చార్జి సిద్దిఖ్, స్థానిక నేతలు ఆవుల నాగేంద్ర, జనార్దన్ ఆచారి, పుత్తూరు సురేష్, దండు మునికృష్ణ, రఫీ, అస్లామ్, హాజీ, బెల్లంకొండ వాణి, పార్టీ జిల్లా మహిళా విభాగ అధ్యక్షురాలు మొయిళ్ల గౌరి, కర్తం జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ఏపీఆర్ ట్రస్ట్ ద్వారా ఎంతో చేయూత



ప్రచారం చేస్తున్న ఆదాల హిమబిందు

నెల్లూరు సిటీ: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు రూరల్ అభ్యర్థి ఆదాల ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా 24వ డివిజన్ కల్లూరుపల్లి, ఇందిరమ్మ కాలనీ తదితర ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారాన్ని ఆయన కుమార్తె ఆదాల హిమబిందు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఏపీఆర్ ట్రస్ట్ ద్వారా మహిళలకు ఎంతో చేయూతను ఆదాల అందించారని చెప్పారు. రానున్న ఎన్నికల్లో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యేగా ఆదాల ప్రభాకర్‌రెడ్డి.. ఎంపీగా విజయసాయిరెడ్డిని గెలిపించాలని కోరారు. పార్టీ నేతలు లక్ష్మీసునంద, శ్రీనివాస్, శ్రీధర్‌రెడ్డి, 24వ డివిజన్ ఇన్‌చార్జీలు సీళ్ల సునీల్‌యాదవ్, సురేంద్రరెడ్డి, మురళీయాదవ్, నేతలు ఆదిశేషారెడ్డి, జగదీష్‌రెడ్డి, విష్ణు, ఖాదర్‌బాషా, గోపీ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో పుత్రకామేష్టి యాగం



నెల్లూరు(బృందావనం): సీతారామ, లక్ష్మణ, హనుమత్ సమేత అనంత కోదండరామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని బాలాజీనగర్‌లోని సీతారామస్వామి మందిరంలో పుత్రకామేష్టి యాగాన్ని భక్తిశ్రద్ధలతో మంగళవారం నిర్వహించారు. పూజా కార్యక్రమాలను మాచవోలు కోటేశ్వరశర్మ ఆధ్వర్యంలో జరిపారు. ఉభయకర్తలుగా అమర్తలూరు వెంకటేశ్వర్లుగుప్తా, గీతాంజలి, సురేంద్రనాథ్‌గుప్తా, అన్నపూర్ణ దంపతులు తదితరులు వ్యవహరించారు. మందిర కమిటీ నిర్వాహకులు సోమిశెట్టి వెంకటరత్నం, తన్నీరు మస్తాన్‌రావు, కిశోర్, అప్పల వెంకటసత్యం, అమరా మోహన్‌రావు, శేషగిరిరావు, శ్రీరామ్ వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్‌హెచ్‌పీలకు శిక్షణ



మాట్లాడుతున్న పెంచలయ్య

నెల్లూరు(మినీబైపాస్): నగరంలోని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయంలో ఎమ్మెల్‌హెచ్‌పీలు, సీహెచ్ఓలకు శిక్షణ కార్యక్రమాన్ని వైఓఎస్ఏఐడీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. డీఎంహెచ్ఓ పెంచలయ్య, ఏడీఎంహెచ్ఓ ఖాదర్‌వలీ, డాక్టర్లు రమేష్, బ్రహ్మేశ్వరనాయుడు, నవీన్, రవీంద్రనాథ్, బాలచంద్రబాబు, శ్రీనివాసులు, వాసవి, శ్రావణి, గోపీకృష్ణ పాల్గొన్నారు.